41

విషయము నంబరు :- 41

:- నగరాభివృద్ధి సంస్థ పరిదిలో స్థల విభాగమునకు కావలసిన కనీస స్థలము - ఆమోదించుట గురించి.

-----

ఎజెండా నోటు :-

నగరాభివృద్ధి సంస్థ, అభివృద్ధి క్రమబద్ధీకరణ నిబంధనలలో పట్టణ పరిదిలో పాత పట్టణములు అధిక భవనములతో కూడి న స్థలములు మరియు అర్బన్ కాంప్లెక్సులలో ఉన్నకొన్ని గ్రామములు తప్ప స్థల కనీస విస్తీర్ణము 200 చ.మీ. నిర్ణయించబడినది. అదే అభివృద్ధి క్రమబద్ధీకరణ నిబంధనల యందు పాత పట్నం ప్రాంతములో 100 చ.మీ.లున్న గ్రామముల మరియు అర్బన్ కాంప్లెక్సులు గల ఏరియాలో 150 చ.మీ.న్నా ఉండుటకు ప్రతిపాదించబడినది. ప్రభుత్వం వారు, తమ జి.ఓ.ఎమ్.ఎస్. నం.62, ఎమ్.ఎ. తే 28-1-70 నందు గుడిసెలు స్థలములు మురికివాడలు గల స్థలములు, ఆర్థిక బలహీన వర్గములు ప్రాంతములు మరియు పారిశ్రామిక కర్షక గృహశాలనేలలో తప్ప మిగతా అన్ని పట్టణ ప్రాంతములలోను కనీస స్థల విస్తీర్ణము 200 చ.మీ.గా మరియు ప్లాటు యొక్క కనీస వెడల్పు 9 మీ.గా నిర్ణయించిరి.

నగరాభివృద్ధి సంస్థ యొక్క కొన్ని లేఔట్లు లలో కనీస స్థల విస్తీర్ణము 200 చ.మీ.కటటే చాలా తక్కువగా ఉన్నవి. ఎందుచేతనంటే తక్కువగా లభ్యమగుతున్న భూమిని పెరుగుతున్న జన సాంద్రతను దృష్టిలో ఉంచుకొని తగు విధముగా ఉపయోగించుటకుగాను స్థలముల యొక్క విస్తీర్ణమును తగ్గించమని హడ్కో వారు కోరు చున్నారు. యీ సంధర్భముగా యీ కార్యాలయపు రి.క. నం.537/78/హెచ్.2, తే 13-6-89 దీన, యీ క్రింది సెట్ బేక్‌లుతో 100 చ.మీ.ప్లాట్లు కనీస విస్తీర్ణముగా నిర్ణయించుటనుగాను ప్రతిపాదనలు ప్రభుత్వము వారికి పంపడ మైనది.

| | |
|---|---|
| ముందు మరియు వెనుక భాగములు | 1.52 మీ. |
| ప్రక్క భాగము | 1.00 మీ. |
| కవరేజి. | 70 శాతము. |
| ఎఫ్.ఎ.ఆర్. | 1.5 |

పై విషయము ప్రకారము స్థల విభాజన ప్లాటు యొక్క కనీస విస్తీర్ణము పైన పేర్కొనబడిన సెట్‌బేక్‌లతో 100 చ.మీ.లుగా ఆమోదించుటకుగాను మరియు ఆ ప్రతిపాదనలు ఖరారు చేయుటకు గాను ప్రభుత్వంవారి ఆమోదమునకు పంపుటకుగాను, నగరాభివృద్ధి సంస్థ సమావేశము ముందు ఉంచడ మైనది.

--------

41 Approved and recommended to Government with a modification that minimum plot extent should be 90 Sq.mts. with a minimum width of 6 mts. Also resolved to follow the modified regulations pending approval by the Government.

29/7/1989.